**ప్రజల మాట ప్రగతి బాట**

# ఖానాపూర్ నియోజకవర్గం



ఖానాపూర్‌రూరల్ : సూర్జాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న నాయకులు



ఉట్నూర్ రూరల్ : గ్రామస్తులకు కరపత్రాలు అందిస్తున్న సల్గర్ రవీందర్

## బీఆర్ఎస్‌కే పట్టం కట్టండి

■ నాయకుల విస్తృతంగా ప్రచారం

పెంబి, నవంబర్ 1 : పల్లెలు మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఇటిక్యాల, సఖిగూడ, జంగగూడతోపాటు ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, మహేందర్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ టీకాజీ, నాయకులు బానవత్ విలాస్, రూప్‌సింగ్, కున్సో త్ విలాస్, నర్సారెడ్డి, బడుగు మల్లేశ్, ధర్మేందర్, సరోజ, నర్సయ్య తెలిపారు.



పెంబి : ఇటిక్యాల గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**లక్కుగూడలో..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 1 : గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. బుధవారం సాలేవాడ(కే) గ్రామ పంచాయతీలోని లక్కుగూడ గ్రామంలో ఎంపీటీసీ సల్గర్ రవీందర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ స్తులకు సూచించారు. ఉప సర్పంచ్ భూపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలి..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 1 : ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. రాజురా, సూర్జాపూర్, మస్కాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆకుల వెంకగౌడ్, చిన్నం రవి, పులివేని సత్యనారయణ, చిలివేరి మల్లేశ్, గుమ్ముల లింగన్న, గడ్డం శ్రీనివాస్, పెద్దిరాజు, రాచర్ల శ్రీనివాస్, ఎర్రన్న, బల్గం రమేశ్, అనుప హరీశ్, బక్కశెట్టి అశోక్, బూసి నరేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు అధైర్య పడవద్దు..



మాట్లాడుతున్న జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్

దస్తురాబాద్, నవంబర్ 1 : కార్యకర్తలు అధైర్య పడవద్దని బీఆర్ఎస్ అండగా ఉంటుందని జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్ పేర్కొన్నారు. మున్యాల గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఆమె సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అందరం కట్టుబడి ఉండి పార్టీ కోసం పని చేయాలని, ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ కోసం కష్టపడి సేవ చేసిన వారిని గుర్తించి తగిన న్యాయం చేస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన నాయకులు

నార్నూర్, నవంబర్ 1 : గాదిగూడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలా ధ్యక్షుడు పుసం బాదిరావ్ మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేసి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేద్దామన్నారు. ఎంపీపీ ఆడా చంద్రకళరాజేశ్వర్, వైస్ ఎంపీపీ మర్సువనే యోగేశ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## జాతరకు ముస్తాబైన భీమన్న ఆలయం



భీమన్న గజాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న ముదిరాజ్ కమిటీ నాయకులు

ఖానాపూర్ రూరల్, నవంబర్ 1 : ఖానాపూర్‌లోని పద్మావతినగర్‌లో అతి ప్రాచీన పురాతన చరిత్ర కలిగిన భీమన్న మందిరంలో ఉత్సవాలు ప్రారంభయ్యాయి. ముదిరాజ్ ఆలయ కమిటీ సభ్యులు భీమన్న ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఉత్సవాలు మూడు రోజులుగా కొనసాగుతున్నాయి. బుధవారం భీమన్న దేవుడిని ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. గురువారం పట్టణంలో పలు వార్డుల్లో భీమన్న దేవుడిని ఊరేగించి గంగ నీళ్ల స్నానానికి బయలు దేరారు. శుక్రవారం ఉదయం బండారు బసంతం జాతర జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



జాతరకు ముస్తాబైన భీమన్న ఆలయం

## హత్యా రాజకీయాలు మానుకోవాలి



ఖానాపూర్‌టౌన్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజగంగన్న

ఖానాపూర్ టౌన్, నవంబర్ 1 :కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి రాజగంగన్న సూచించారు. బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని అందులో భాగం గానే హత్యా రాజకీయలకు ఈ పార్టీ తెరలేపిందన్నారు. రాష్ట్రంలో మరోసారి మెజార్టీ స్థానాలతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు చెబుతుండడంతో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయలు చేస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ప్రజాప్రతినిధులు, నాయకులు రాము నాయక్, అకుల వెంకగౌడ్, పుప్పాల గజేందర్, కావలి సంతోష్, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, అమంద శ్రీనివాస్, వాల్‌సింగ్, కారింగుల సుమన్, కరిపె శ్రీను, ఎనుగందుల రాజేశ్, రామిడి మహేశ్, సుద్దాల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



దస్తురాబాద్ : తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**దాడి చేయడం హేయమైన చర్య**

దస్తురాబాద్, నవంబర్ 1 : దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై భౌతిక దాడి హేయమైన చర్య అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ దాడిని ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎండీ జాకీర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీపీ సింగరి కిషన్, మున్యాల తండా సర్పంచ్ నాగవత్ సురేశ్ నాయక్, నాయకులు రామడుగు రమేశ్ రావు, సంతపూరి శ్రీనివాస్, నిమ్మతోట శివయ్య, బాదం లక్ష్మీరాజం, దాసరి సుధాకర్, బొమ్మెన గోపి, కంకర్ల రాములు, కమలాకర్ గౌడ్, చెవుల మద్ది నర్సయ్య, అల్లాటి రాజేందర్, లచ్చన్న, నన్న రాజు, చందు నాయక్, శివలాల్, కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.